కమలమ్మ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

వనపర్తి టౌన్, మార్చి 27 : జిల్లా కేంద్రంలోని 10వ వార్డు నాగవరానికి చెందిన కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం నాగవరానికి చేరుకొని కమలమ్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, రమేశ్‌గౌడ్, నాగన్నయాదవ్, తిరుమల్, సుధాకర్, వెంకటేశ్‌గౌడ్, రవి, నరేశ్, హేమత్, రాము, భాగ్యరాజ్, శీను, లక్ష్మణ్, శివ, యాదగిరి, నాగవరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 27 : ప్లాట్ల క్రమబద్ధీకరణకు 25శాతం రిబేట్‌తో చివరి మూడు రోజులే అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సంతోష్ ప్రకటనలో పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ స్కీం కింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం దర ఖాస్తు చేసుకున్న దర ఖాస్తుదారులకు ప్రభుత్వం కల్పించిన 25శాతం రిబేట్ ఈనెల 31వరకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మూడు రోజులే గడువు ఉన్నందునా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరిం చుకోవాలన్నారు. గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేట్ వర్తించదని తెలిపారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజుల్లో అనమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు.

ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి రజిని

వనపర్తి టౌన్, మార్చి 27 : వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి రజిని అన్నారు. గురువారం వనపర్తి మండలం చందాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ఇస్తే వాహనాలు నడిపిన సమయంలో ప్రమాదంలో ఇతరులు మరణిస్తే యజమానులపై హత్య కేసులు నమోదవుతాయన్నారు. ఉచిత న్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య, పాఠశాల హెచ్ఎం శంకరయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

మల్దకల్, మార్చి 27 : అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించి, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి సునంద అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో గట్టు మండల అంగన్‌వాడీ సెక్టార్ సమావేశాన్ని సీడీపీవో హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిణి సునంద మాట్లాడుతూ వేసవి కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పిల్లలకు భోజనం పెట్టి ఇండ్లకు పంపించాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, టీహెచ్‌ఆర్ పంపిణీ, ఎఫ్ఆర్ఎస్ ఆన్‌లైన్ నమోదు, ప్రీస్కూల్ మెటీరియల్ తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవోతోపాటు సూపర్‌వైజర్లు సంధ్యారాణి, తెల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంఘం ఎన్నిక

వనపర్తి టౌన్, మార్చి 27 : జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో గురువారం న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్, జనరల్ సెక్రటరీగా వెంకటరమణ విజయం సాధించారు. అధ్యక్ష పదవికి కిరణ్‌కుమార్, మోహన్‌కుమార్‌యాదవ్, రామచంద్రారెడ్డి పోటీపడగా, ఐదు ఓట్ల మెజార్టీతో కిరణ్‌కుమార్ గెలుపొందారు. వనపర్తి బార్ అసోసియేషన్‌లో మొత్తం 147 ఓట్లుండగా, 137 ఓట్లు పోలయ్యాయి. అందులో కిరణ్‌కుమార్‌కు 55, మోహన్‌కుమార్‌యాదవ్‌కు 50, రామచంద్రారెడ్డికి 32 ఓట్లు వచ్చాయి. జనరల్ సెక్రటరీగా వెంకటరమణ గెలుపొందగా, కోశాధికారిగా రాజు, మహిళా ప్రతినిధిగా కల్యాణి విజయం సాధించారు. మిగిలిన పోస్టులు ఉపాధ్యక్షుడిగా శ్యామ్, జాయింట్ సెక్రటరీగా శంకర్, లైబ్రరీ సెక్రటరీగా యాదగిరి, స్పోర్ట్స్ సెక్రటరీగా రాందూళి, ఈసీ మెంబర్లుగా శ్రీనివాస్‌గౌడ్, రాజు, ఎండీ నిరంజన్, భరత్‌కుమార్, నరేందర్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా అడ్‌హక్ కమిటీ సభ్యులు మోహన్ గౌడ్, కృష్ణమోహన్ వ్యవహరించారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులను న్యాయవాదులు కోర్టు ఆవరణంలో సన్మానించి అభినందించారు.

భారీ మొసలి పట్టివేత

పట్టుబడిన మొసలితో స్నేక్ సొసైటీ సభ్యులు

పెద్దమందడి, మార్చి 27 : మండల కేంద్రంలోని పెద్ద చెరువులో సంచరిస్తున్న భారీ మొసలిని బంధించారు. గురువారం చేపల వేటకు వెళ్లి వెంకటన్న, రమేశ్, దర్శన్ రాఘవేందర్ చెరువులో సంచరిస్తున్న మొసలిని చూసి వెంటనే మత్స్యకారుల సంఘం అధ్యక్షులు వాకిటి నరేశ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఆయన వెంటనే స్నేక్ సొసైటీ వ్యవస్థాపకుడు చీర్ల కృష్ణసాగర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. హుటాహుటినా అక్కడికి చేరుకున్న కృష్ణసాగర్ పెద్ద చెరువు ఒడ్డు వైపు పడుకొని ఉన్న ఏడు ఫీట్ల పొడవు, 80 కేజీల మొసలిని చాకచక్యంగా బంధించి గ్రామంలోకి తీసుకువచ్చి ఘణపురం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌కు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో ప్రసాద్‌రెడ్డి, కృష్ణసాగర్ మాట్లాడుతూ వేసవికాలం సమీపించినందున చెరువులో నీటిమట్టం రోజురోజుకు తగ్గుముఖం పట్టడంతో చెరువులోపల ఉండే మొసళ్లు సమీపాన ఉండే పంట పొలాల్లోకి రావడం జరుగుతుందని చెప్పారు. గొర్రెల, పశువుల కాపరులు, గొర్రెల గుంపును చెరువుకు సమీపాన తీసుకొని వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. బంధించిన మొసలిని కృష్ణానది పరివాహక ప్రాంతంలో వదిలివేయడానికి బొలేరో తీసుకువెళ్లారు. మొసలి ని బంధించిన వారిలో ఎస్సై యుగంధర్‌రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నరేశ్‌కుమార్, విజయ్‌రాజు, సాగర్స్ స్నేక్ సొసైటీ సభ్యులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అర్జెంటుగా కావలెను
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు

- పకడ్బందీ చర్యలు చేపట్టాలి
- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, మార్చి 27 : యాసంగి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. గురువారి ఐడీవోసీ సమావేశ మందిరంలో ఐకేపీ, పీఏసీసీఎస్ మిల్లు యజమానులు, రవాణా సంస్థలతో ధాన్యం సేకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు షెడ్డు, కుర్చీలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఏదైనా సెంటర్‌లో మౌలిక సదుపాయాలు లేనిపక్షంలో కమీషన్ నిలిపివేస్తామనిని హెచ్చరించారు. ఏ-గ్రేడ్ వరికి రూ.2,320, సాధారణ రకం ధాన్యానికి రూ.2,300 ధర ఇస్తున్నట్లు చెప్పారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం ద్వారా క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందువల్ల సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేర్వేరుగా కనీసం 500 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందునా తేమ శాతం 14 త్వరగా వస్తుందని, వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని నిర్దేశించిన గోదాం మిల్లో లేదా మిల్లుకు తరలించాలని సూచించారు. ధాన్యాన్ని దింపుకొని వెంటనే ట్రాక్ షీట్ పంపించాలని, ట్రాక్ షీట్ ఆధారంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తేమ మిషన్లు, ధాన్యం తూర్పారబెట్టే యంత్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఏప్రిల్ ఒకటి నుంచి జిల్లాలో కొన్ని చోట్ల వరి కోతలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని, ఆలోగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి విశ్వనాథ్, సివిల్ సప్లయ్ డీఎం జగన్ మోహన్, కో-ఆపరేటివ్ అధికారి ప్రసాద్‌రావు, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి..

ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానను ఆకస్మికంగా కలెక్టర్ సందర్శించి, దవాఖానలో రోగులకు కావాల్సిన వసతులపై ఆరా తీశారు. బాలింతలు, తల్లులు పిల్లలకి ఫీడింగ్ ఇవ్వడానికి ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని సూచించారు. కంటి శస్త్రచికిత్స విభాగంలో సేవలను మెరుగుపర్చాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఎన్‌సీడీ క్లినిక్, మైత్రీ ట్రాన్స్ (ట్రాన్స్ జెండర్) క్లినిక్‌ను తనిఖీ చేశారు. అనంతరం దవాఖానలో రోగులకు ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా ఖాళీ ప్రదేశాల్లో కొన్ని మొక్కలు నాటించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ ఏర్పాటు కోసం సిద్ధం చేస్తున్న గదిని పరిశీలించి టీజీఎస్ఎంఐడీసీ ఇంజినీరింగ్ విభాగం డీఈకి సూచనలు చేశారు. అనంతరం డయాలసిస్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రోగులకు ఏ విధంగా చికిత్స అందిస్తున్నారు, వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన..

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటీవ్ భవన నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. అడ్మినిస్ట్రేటీవ్ బ్లాక్‌లో నిర్మాణంలో ఉన్న రెండు లెక్చర్ హాళ్లను నెల రోజుల్లోపు పూర్తి చేసి అప్పగించాలని ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్ భవనాలను నెలన్నరలోగా పూర్తి చేసి విద్యార్థులకు అప్పగించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ రంగారావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి పాల్గొన్నారు.

వందశాతం పథకాలు అమలు చేయాలి..

వనపర్తి టౌన్, మార్చి 27 : మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాలు జిల్లాలో వందశాతం అమలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం సీఈవో, సెర్ప్ దివ్యా దేవరాజన్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేశ్‌కుమార్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యూబీఐడీ సదరం, భర్త/భార్య చనిపోయిన వారికి వృద్ధాప్య పెన్షన్ అమలు, శాశ్వత వలసలు, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఎస్‌హెచ్‌జీ గ్రూపుల ద్వారా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టడం, పెట్రోల్ బంక్‌ల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో చర్చించారు.

ఇందిరా మహిళాశక్తి బజార్ ఏర్పాటు..

జిల్లాలో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉత్పత్తి అయ్యే లేదా జిల్లాకు బ్రాండ్ పేరు ఉన్న వస్తువులు అమ్మేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. నైపుణ్యవంత మైన డాటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలన్నారు. 57ఏండ్ల వయసు దాటిన వృద్ధులకు భర్త, భార్య ఇద్దరిలో ఎవరో ఒకరు మరణిస్తే పింఛన్ బదలాయింపు చేయాలని సూచించారు.

బాలలను హక్కులను కాపాడాలి

ధరూరు, మార్చి 27 : బాల్యం స్వేచ్ఛాయుత వాతావరణంలో గడపాలని మండల ప్రత్యేకాధికారి షకీలభాను అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కల్పించారు.

రైతులతో అధికారుల సమావేశం

గోపాల్‌పేట, మార్చి 27 : మండలంలోని బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్‌గా మారనున్నది. రిజర్వాయర్ పనుల్లో భాగంగా చెరువు కట్ట నిర్మాణ పనులు చేపట్టనున్నారు. కట్ట నిర్మాణం కోసం చెరువు కట్ట వెనకాల 11 ఎకరాల భూమి అవసరం ఉండగా, అందుకు సంబంధించి సర్వే చేశారు. భూమి కోల్పోతున్న రైతులతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు గురువారం గ్రామంలోని రైతు వేదిక వద్ద సమావేశమయ్యారు. ఎవరెవరు ఎంత భూమి కోల్పోతారన్న విషయం రైతులకు వివరించారు. భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం కింద ఎకరాకు రూ.9లక్షల నుంచి ఆపైన ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు సుభాష్ నాయుడు, శివలింగం, సురేశ్, మైనుద్దీన్, యాదయ్య, ఇరిగేషన్ అధికారి గఫార్ ఉన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

జిల్లా ఘణపురం, మార్చి 27 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ (మాతా శిశు సంరక్షణ) ఝాన్సీ అన్నారు. గురువారం జిల్లాఘణపురం, కమాలుద్దీన్‌పూర్ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ముగ్గురు వ్యక్తుల రిమాండ్

గద్వాల అర్బన్, మార్చి 27 : నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి భూమిని కాజేసిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు గురువారం న్యాయమూర్తి ఆదేశించారని గట్టు ఎస్సై మల్లేశ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. గట్టు మండలంలోని తుమ్మలపల్లికి చెందిన పెద్ద హన్మంత్‌కు మిట్టదొడ్డి గ్రామ శివారులో 4-12 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఆయన 1992 సంవత్సరంలో మృతిచెందడంతో ఈ భూమిని ఆయన తమ్ముళ్లు బొంతల చిన్న హన్మంత్(గజ్జన్న), బొంతల దుబ్బ రాముడు, బొంతల గోకారి సమానంగా అనుభవిస్తున్నారు. ఈ క్రమంలో బొంతల గోకారి కొడుకు బొంతల రామలింగయ్య తన పెద్ద నాన్న వ్యవసాయ భూమిని అక్రమంగా దక్కించుకోవాలని పన్నాగం పన్నాడు. 2018 సంవత్సరంలో పెద్ద నాన్న పేరుపై ఉన్న భూమిని రాయచూర్ పెద్ద హన్మంత్ తండ్రి నర్సయ్య అధార్‌కార్డు తీసుకొని పెద్ద హన్మంత్ భూమిని రాయచూర్ హన్మంత్‌గా సృష్టించాడు. 2021 సంవత్సరంలో తుమ్మలపల్లికి చెందిన బైని ఆంజనేయులు, మిట్టదొడ్డి నర్సింహులు సహకారంతో 4-12 ఎకరాల భూమిని రాయచూర్ పెద్ద హన్మంత్ భూమిని తన పేరుపై మార్చుకున్నాడు. నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి భూమి కాజేశాడని బొయ చిన్న హన్మంత్ కోర్టును అశ్రయించడంతో గురువారం రెండు వర్గాల వాదనల అనంతరం న్యాయమూర్తి మోసపూరితంగా భూమిని కాజేసిన వ్యక్తులను రిమాండ్‌కు తరలించాలని ఆదేశించారు. రామలింగయ్య, బైని ఆంజనేయులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, మిట్టదొడ్డి నర్సింహులు పరారీలో ఉన్నట్లు ఎస్సై వెల్లడించారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ

మదనాపురం, మార్చి 27 : రంజాన్ సందర్భంగా మదనాపురానికి చెందిన ఖాజా వైఫౌండ్రీస్ గురువారం దుప్పల్లి గ్రామంలో పేద ముస్లిం మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఖాసీం, నజీర్, పాషా, చాంద్‌పాషా, జహంగీర్, గౌస్, మామ్, ఖాదర్, శర్బుద్దీన్, నవాజ్, ఖుర్బాన్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధారంలో దారి దోపిడీ

గోపాలపేట, మార్చి 27 : కారును అడ్డగించి దారి దోపిడీకి పాల్పడిన ఘటన మండలంలోని బుద్ధారంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం ప్రకారం.. గద్వాలకు చెందిన షేక్ అహ్మద్, ఆంజనేయులు కారులో మిర్యాల గూడ వెళ్లారు. గురువారం తిరుగు ప్రయాణంలో తెల్లవారు జామున 4గంటల సమీపంలో బుద్ధారం-చిట్యాల మధ్య ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కారును అడ్డగించి కారులో వెళ్తున్న ఇద్దరిని బెదిరించి వారి వద్ద నుంచి 4 సెల్ ఫోన్లు, రూ.3వేల నగదును అపహరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- గద్వాల ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, మార్చి 27 : జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తున్నదని ఎస్పీ తోట శ్రీనివాసరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్‌శాఖ కార్యాలయంలో అధునాతన పరికరాలను ట్రాఫిక్ సిబ్బందికి ఎస్పీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా అమలుపరిచే ట్రాఫిక్ నియమాలను మరింత పకడ్బందీగా అమలు చేసేందుకు దోహదపడుతాయన్నారు. ఐరన్ బారికేడ్స్-10, రిఫ్లెక్ట్ జాకెట్స్-10, బ్రీత్ అనలైజర్లు-09, బొల్లార్డ్స్-50, బాటమ్స్-20, రేడియం టేప్ రోలర్స్-25 తదితర పరికరాలను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో సతీశ్‌కుమార్, ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు తదితరులు ఉన్నారు.

పోలీసుస్టేషన్‌కు స్థల పరిశీలన

అమరచింత, మార్చి 27 : మండలంలోని ప్రియదర్శిణి జూరాల ప్రాజెక్టు సందర్శకుల రక్షణ కోసం అవుట్‌పోస్టు పోలీస్‌స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు రావడంతో గురువారం వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్, ఆత్మకూర్ సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేశ్‌తో కలిసి ప్రాజెక్టు సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణ రక్షణే ధ్యేయంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తున్నదని పేర్కొన్నారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు సందర్శనకు వచ్చే వారు ప్రమాదాల బారిన పడుకుండా జాగ్రత్తలను తీసుకుంటుంటున్నట్లు తెలిపారు. సెల్ఫీ కోసం, నిర్లక్ష్యంతో, క్షణికావేశంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వాటి నివారణ కోసం అవుట్‌పోస్ట్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమరచింత పెద్దచెరువు సమీపంలో ఉన్న నాగులకుంట కల్వ కింద పంటలు సాగు చేసే రైతులు రెవెన్యూ అధికారులకు విన్నవించినా సాగునీటికి పరిష్కారం చూపడం లేదని ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని చూచించారు.

జూరాల ప్రాజెక్టు సమీపంలో స్థల పరిశీలన చేస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మదనాపురం, మార్చి 27 : మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. గురువారం రైతులు, ప్రజలతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ ఏనుకుంట రిజర్వాయర్ నీళ్లు కాల్వల ద్వారా పంటలకు అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మట్టి, సిల్ట్, జమ్ము పేరుకుపోయి నీళ్లు పారడం లేదన్నారు. తక్షణమే వాటిని తొలగిస్తే పంటలకు పుష్కలంగా నీరు పారు తాయని తెలిపారు. దుప్పల్లి దళితులకు సంబంధించిన 70ఎకరాలకు సరిగా నీరు పారడం లేదన్నారు. దంతనూరులో బోర్లు ఎండి పోవడంతో 100 ఎకరాల పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. గోవిందహల్లిలో చెక్ డ్యామ్ నిర్మిస్తే రైతులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. రామన్‌పాడు వద్ద షెటర్లకు రిపేరు చేయించి నీటి వృథాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసీల్దార్ అబ్రహం లింకన్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెంకట్రాములు, విష్ణు, ప్రసాద్, వెంకటేశ్, చిరంజీవి, చెన్నయ్య, మనివర్ధన్, మాసన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

అలంపూర్ చౌరస్తా, మార్చి 27: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వస్తే పంచాయతీల పెండింగ్ బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటై 17నెలలైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు లోకేశ్వర్‌రెడ్డి, శేషన్ గౌడ్‌అన్నారు. గురువారం అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మండలం లోని పలు గ్రామాల సర్పంచ్‌లను పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ.. ప్రభుత్వం అరెస్టులు చేసి మమ్మల్ని ఇబ్బందులు గురిచేయడం సరికాదని అన్నారు. గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యపరచడం ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శేషన్ గౌడ్ ఈదన్న, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

అయిజ : పోలీసుల అదుపులో మాజీ సర్పంచులు

అయిజలో..

అయిజ, మార్చి 27: పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా అరెస్టు తీటనా మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీకి రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం గురువారం పిలుపునిచ్చింది. దీంతో మండలంలోని గుడు దొడ్డి, మేడికొండ, కిష్టాపురం గ్రామాల మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టులతో ఎంతకాలం ప్రభుత్వాన్ని నడుపుతారని మండిపడ్డారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో తిప్పారెడ్డి, సుంకన్న తదితరులు ఉన్నారు.

ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచులు

దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల రూరల్, మార్చి 27 : నిరుద్యోగ క్రిస్టియన్ యువతకు వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు గుర్తింపు పొందిన సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రమేశ్‌బాబు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ట్రైనింగ్ ఎంప్లాయిమెంట్, ప్లేస్‌మెంట్ పోగ్రాం పథకంలో భాగంగా పదో తరగతి, ఆపై చదివిన క్రిస